క్లుప్తంగా

సైబర్ నేరాలపై సమాచారం ఇవ్వండి



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

పెద్దపల్లిరూరల్: ఆన్‌లైన్ మోసాలకు గురై సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోతే వెంటనే హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని షీటీం ఇన్‌చార్జి మల్లయ్య కోరారు. పెద్దపల్లిలోని సింధూర ఐటీఐలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, యాంటీడ్రగ్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100కు గానీ లేదా 63039 23700 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. షీటీం సభ్యులు సురేశ్, ప్రిన్సిపాల్ రోహిత్ ఉన్నారు.

జాగ్రత్తగా ఉండాలి

జూలపల్లి: సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ రాంచంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బుధవారం ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. కానిస్టేబుళ్లు అత్తరుద్దీన్, అజీమొద్దీన్ ఉన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ




కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్ వెంకటేశ్వరరావు

కమాన్‌పూర్: కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పలువురు మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. జూలపల్లిలోని ఆదర్శనగర్ సానా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. నల్లవెల్లి శంకర్, ఇనగంటి భాస్కర్‌రావు, చెప్యాల సమ్మయ్య, గుమ్మడి అంజయ్య, రాము, సంపత్, అతీఫ్, వినోద్‌కుమార్, శ్రీనివాస్, జబ్బార్, సాయి, శంకర్ పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి జిల్లా సమావేశం

సుల్తానాబాద్: కరీంనగర్ జిల్లా కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుండా థామస్ తెలిపారు. మండల కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని, జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు కనకం శంకర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారం శ్రవణ్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఇంజపురి వివేక్, ఉపాధ్యక్షుడు వడ్లూరి గంగారం, ఎమ్మార్పీఎస్ ఏదుల్ల ప్రవీణ్, క్యాదాసి చంద్రమౌళి, ఎనుగందుల నాంపల్లి, మణిక్‌బాయ్, రాజయ్య, దేవదాస్, శ్రీకాంత్ శ్రీను పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లి శ్రీసరస్వతి విద్యాలయంలో బుధవారం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు తనకే వేసి అధిక మెజారిటీతో తనను గెలిపించాలని ఆయన కోరారు. పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ముంజాల హరికృష్ణగౌడ్, హెచ్‌ఎంలు సబ్బని ప్రసాద్, నజీర్, మాజీ సర్పంచ్ ఆరెల్లి రమేశ్, నాయకులు శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధునిక గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తా

ఓదెల: తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆధునిక గ్రంథాయాలు ఏర్పాటు చేస్తానని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఆయన పట్టభద్రులతో సమావేశమయ్యారు. యువత పోటీ పరీక్షలకు అనుకూలంగా ఆధునిక గ్రంథాలయాలను కంప్యూటీకరణ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు చేశారు. అంతకుముందు కొలనూర్ నుంచి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి మీదుగా ఓదెలకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. నాయకులు గట్టుయాదవ్, తానిపర్తి తిరుపతిరావు, పల్కపాటి రాజేశ్ కుమార్, మద్దెల రామకృష్ణ పాల్గొన్నారు.

తాగునీటి ఇక్కట్లు.. ఇంకెన్నాళ్లు?

- మూతపడుతున్న తాగునీటి శుద్ధి కేంద్రాలు
- పంచాయతీలకు ఆర్థిక భారంగా మారిన వైనం
- నిర్వాసిత గ్రామాలపై 'నీరు'గారుతున్న ఎన్టీపీసీ లక్ష్యం



అంతర్గాంలో మూతపడిన వాటర్ ప్లాంట్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ (ఆర్‌వో) ప్లాంటు నిర్వహణ పంచాయతీలకు ఆర్థిక భారంగా మారింది. దీంతో అకారణంగా మూతపడుతున్నాయి. ఫలితంగా ఎన్టీపీసీ లక్ష్యం నీరుగారుతోందని స్థానికంగా విమర్శలు వివనస్తున్నాయి. గ్రామీణ ప్రజలకు రక్షిత శుద్ధజలాలు అందించేందుకు మండల పరిధిలోని గోలివాడ, టీటీఎస్ అంతర్గాంతో పాటు ఎన్టీపీసీ నిర్వాసిత గ్రామమైన మొగల్‌పహాడ్‌లో దశాబ్దకాలం క్రితం ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి కేంద్రాలను మూసివేశారు. సాంకేతిక మరమ్మతులు, ఆర్థిక వనరుల లేమితో పంచాయతీ నిర్వాహకులు మూసివేశారు. ఫలితంగా గ్రామీణ ప్రజలకు శుద్ధిజలాలు అందడంలేదు. నవరత్న కంపెనీగా అవతరించిన ఎన్టీపీసీ కోట్లాది సీఎస్ఆర్ నిధులతో చేపట్టే సంక్షేమ పథకాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

పంచాయతీలకు నిర్వహణ భారం..

గ్రామాల్లో శుద్ధి జలకేంద్రాలను ఏర్పాటు చేసిన ఎన్టీపీసీ సంస్థ గరిష్టంగా మూడేళ్లు నడవకముందే సాంకేతిక సమస్యలతో మూతపడుతున్నాయి. ఫలితంగా పునరుద్ధరణ పనులకు రూ.లక్షల నిధులు అవసరం ఉండడంతో పంచాయతీలు ఆర్థిక భారంగా భావించి మూసివేస్తున్నారు. ముఖ్యంగా వాటర్ ఫిల్టర్స్ మార్చడం, విద్యుత్ బిల్లుల చెల్లింపు, నీటి పంపింగ్, ప్రతీరోజు పర్యవేక్షణకు ఒక వాచ్‌మెన్ నిర్వహణ పనులు పంచాయతీలకు ఆర్థిక భారంగా మారుతున్నాయి. దీంతో ఎన్టీపీసీ లక్ష్యం నెరవేరడం లేదు.

ఇబ్బందులు తొలగించండి



గ్రామంలో మిషన్ భగీరథ నీరు ఎత్తుగా ఉన్న కాలనీలకు సరఫరా కావడం లేదు. కనీసం ఎన్టీపీసీ అందించే శుద్ధి జలాలు తీసుకెళ్లాలనుకుంటే నిర్వహణ లేకపోవడంతో ప్లాంటు మూసివేశారు. ఫలితంగా మరో కొన్ని నెలల్లో వచ్చే వేసవిలో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొవాల్సిందేనా. దీనిపై పాలకులు ప క్కా ప్రణాళికతో ఎన్టీపీసీపై ఒత్తిడి తీసుకువచ్చి కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలి.

– ఇండిబిల్లి విజయ్, టీటీఎస్ అంతర్గాం

ఆర్థిక భారంతో మూసివేత



వందశాతం ఎన్టీపీసీ నిర్వాసిత గ్రామమైన మొగల్‌పహాడ్‌లో 2010లో సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన శుద్ధి జలకేంద్రం మూడేళ్లు నడిచి మూతపడింది. ఏడాది క్రితం కుందనపల్లి గ్రామ పంచాయతీ ప్రాంగణంలో నూతనంగా సీఎస్ఆర్ శుద్ధి జలకేంద్రం ఏర్పాటు చేసింది. నిర్వహణకు అధిక ఆర్థిక వనరులు అవసరం కావడంతో భారంగా భావించి మూసివేస్తున్నారు. నిర్వాసిత గ్రామ ప్రజలకు సదుపాయాలు కల్పించడంతో ఎన్టీపీసీ పూర్తిగా విఫలమవుతుంది.

– దొంగల మహేందర్‌యాదవ్, మొగల్‌పహాడ్

నిర్లక్ష్యం చేయొద్దు



కుందనపల్లిలో పదినెలల క్రితం నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసే క్రమంలోనే స్పష్టంగా ఎన్టీపీసీ సీఎస్ఆర్ అధికారులకు ఆదేశాలిచ్చాను. గతంలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి కేంద్రాలు మూతపడ్డాయని, వాటి నిర్వహణ బాధ్యత ఎన్టీపీసీ చేపట్టాలని సూచించా. మొక్కుబడిగా స్థాపించి పంచాయతీలకు అప్పగించి చేతులు దులుపుకోవడం సరికాదు. నియోజకవర్గ పరిధిలో మరిన్ని తాగునీటి శుద్ధి కేంద్రాలు, పబ్లిక్ టాయిలెట్స్ ఇతరత్రా సదుపాయాల కల్పనలో ఎన్టీపీసీ నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు.

– మక్కాన్‌సింగ్‌ఠాకూర్, ఎమ్మెల్యే, రామగుండం

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై డిజిటల్ ప్రచారం



అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: రోడ్డు ప్రమాదాల నియంత్రణపై బుధవారం జిల్లా రవాణాశాఖ అధికారులు డిజిటల్ వాహనం ద్వారా అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ఇన్‌చార్జి రవాణా అధికారి మసూద్ అలీ అవగాహన కల్పించారు. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎంవీఐ స్వప్న, ఏఎంవీఐ మధు ఉన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానా తప్పవని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతీఒక్కరు సహకరించాలన్నారు. వాహనదారులు, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మంగళహారతులతో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

సుల్తానాబాద్: పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామి దీక్షాపరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• చికిత్స పొందుతూ ఒకరు మృతి

రామగుండం: మద్యం మత్తులో పురుగుల మందు తాగి అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన ఘటన ముర్మూర్‌లో చోటు చేసుకుంది. అంతర్గాం ఎస్సై బోయ వెంకటస్వామి వివరాల మేరకు అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్‌కు చెందిన గోపు మల్లేశ్(45) కూలీ పనులు, పశువులు మేపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి ఒక కుమారుడు ఉన్నాడు. పదేళ్లుగా మల్లేశ్ మద్యానికి బానిసై పలుమార్లు మతి స్థిమితం కోల్పోయాడు. ఈనెల 6న మద్యం మత్తులో ఇంటి వెనకాల ఉన్న డబ్బాలోని పురుగుల మందు తాగాడు. ఇంట్లోకి వచ్చి వాంతులు చేసుకున్నాడు. ఏమైందని కుటుంబసభ్యులు అడగడంతో డబ్బాలో ఉన్న మందు తాగినట్లు చెప్పాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 వాహనంలో గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి భార్య గోపు దేవక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• తహసీల్దార్ ఎదుట బైండోవర్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన సాధనవేన లక్ష్మి గుడుంబా విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు బుధవారం పట్టుకుని స్థానిక తహసీల్దార్ ఎండీ వకీల్ ఎదుట బైండోవర్ చేశారు. సుల్తానాబాద్ ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి, హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుళ్లు బీర్బల్, సంతోష్, సుమలత పాల్గొన్నారు.

• అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

పెద్దపల్లిరూరల్: బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో బుధవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు రవీందర్, రామ్మోహన్‌రెడ్డి, రాజు, చంద్రయ్య, వెంకటస్వామి, సాగర్, అన్వేష్, రాజయ్య, శంకర్, కొమురయ్య, ఆంజనేయులు, మసూద్, మరియా, భూలక్ష్మి, సుశీల, దేవమ్మ, అంజయ్య ఉన్నారు.

• బాలకార్మికుల నిర్మూలనపై అవగాహన

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు బాలకార్మికుల నిర్మూలనపై డబ్లూడబ్లూ బీసీఐ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం అవగాహన కల్పించారు. సంస్థ ప్రతినిధులు చెలుకల యుగేందర్, మధూకర్ మాట్లాడుతూ బాలకార్మికుల నిర్మూలనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంఈవో ఇరుగురాల ఓదెలు, టీచర్లు పాల్గొన్నారు.

• జర్నలిస్టుకు నివాళి

యైటింక్లయిన్‌కాలనీ: ఛత్తీస్‌గఢ్‌లోని గిరిజన ప్రాంతానికి చెందిన జర్నలిస్టు ముఖేశ్ చంద్రకర్‌ను కిడ్నాప్ చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ బుధవారం యైటింక్లయిన్‌కాలనీలో ఈవీఎస్ ఎన్‌జీవోఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఫౌండేషన్ చైర్మన్ మహేశ్, శంకర్, తిరుపతి, రాజిరెడ్డి, సాగర్, కిషోర్, ప్రశాంత్‌గౌడ్, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

• ఉరేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి యైటింక్లయిన్‌కాలనీ రాజీవ్‌నగర్ తండాకు చెందిన లావుడ్య దేవయ్య(65) బుధవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవయ్య కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. కుడి చేయి పనిచేయకపోవడంతో ప్రభుత్వం నుంచి వస్తున్న దివ్యాంగుల పెన్షన్‌తో జీవిస్తున్నాడు. భార్య రెండేళ్ల క్రితం మరణించింది. అప్పటి నుంచి ఒంటరిగా ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. బుధవారం తెల్లవారుజామున గది తలుపులు తెరిచి ఉండడంతో కుటుంబ సభ్యులు వెతకగా ఇంటి సమీపంలోని చేద బావిలోని ఇనుప రాడుకు దోతితో ఉరేసుకొని కనిపించాడు. మృతుడి పెద్ద కుమారుడు రాజేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దేవయ్యకు ముగ్గురు కొడుకులు ఉన్నారు.

• ఉచిత వైద్యశిబిరం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అప్పన్నపేటలోని సెంట్‌ఆన్స్ ఆసుపత్రి వైద్యురాలు పియోరినా వైద్యసిబ్బంది పాల్గొన్నారు. పలువురికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. పల్లె శాంతిరాజ్, రమాదేవి, సిబ్బంది హెలెన్, సుమ, అక్షయ, రాయమల్లు, నాగభూషణం, గిద్యోను, అజయ్, అబ్రహం ఉన్నారు.

• కవితక్క సభ తాత్కాలిక వాయిదా

రామగిరి: మండలంలోని సెంటినరికాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. ఈ నెల 9న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అతిథిగా వచ్చే సమావేశానికి అనుమతి కోరితే పోలీసులు అనుమతి నిరాకరించారన్నారు. కవితక్క సభను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు కుమార్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

• పాస్టర్స్ అసోసియేషన్ ఎన్నిక

ఓదెల: పాస్టర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా కొలనూర్ గ్రామానికి చెందిన పాస్టర్ బొంగోని సదయ్యగౌడ్ బుధవారం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా హోనాక్‌పాల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ జేవియర్, కార్యదర్శి పాస్టర్ స్టాన్లీ, ట్రెజరర్ పాస్టర్ శాంసన్ ఎన్నికయ్యారు.

వైభవంగా దీపోత్సవం



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లో వైభవంగా దీపోత్సవం నిర్వహించారు. బుధవారం రాత్రి ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వైకుంఠపురం హరిహర ఆలయ ప్రాంగణంలోని వేంకటేశ్వర ఆలయంలో విష్ణుసహస్ర నామ సమితి, ఆలయ పూజారి వానమామలై రామాచార్యుల ఆధ్వర్యంలో దీపోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి వెండి ఆభరణాలు



వెండి ఆభరణాలు బహూకరిస్తున్న ప్రణీత్, శ్వేతరెడ్డి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఫెర్టిలైజర్‌సిటీ టౌన్‌షిప్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం కనకమెడల ప్రణీత్ శ్వేతరెడ్డి దంపతులు మూలవిరాట్‌కు రూ.లక్ష విలువైన వెండి ఆభరణాలు అందించారు. ఆలయ అర్చకులు కర్నె అశోక్ శర్మ, ఆలయ గురుస్వామి ఆడెపు లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

లెదర్ ఇండస్ట్రీ భూములకు హద్దులు ఏర్పాటు చేయండి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగపూర్ గ్రామ శివారులోని 132 సర్వే నెంబర్‌లో గత ప్రభుత్వం లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు కోసం కేటాయించిన 25 ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయని, తక్షణమే సదరు భూములకు సరిహద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. బుధవారం అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు అంతర్గాం తహసీల్దార్ సబార్డినేట్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా లెదర్ ఇండస్ట్రీ పార్కు ఏర్పాటుకు సుముఖంగా ఉండడంతో తక్షణమే కేటాయించిన భూములకు హద్దులు నిర్ణయించి ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేశ్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, కాంపెల్లి సతీశ్, అంతర్గాం మండల అధ్యక్షుడు ఇండిబిల్లి రవీందర్, బూడిద మహేందర్, గద్దల లింగస్వామి ఉన్నారు.

గర్భసంచిలో పెద్దగడ్డల తొలగింపు



తొలగించిన గడ్డ

పెద్దపల్లిరూరల్: జిల్లా ఆసుపత్రిలో బుధవారం జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ గర్భసంచిలో ఉన్న పెద్దగడ్డలను వైద్యులు శస్త్రచికిత్స చేసి తొలగించారు. మూడేళ్లుగా నొప్పితో బాధపడుతున్న సదరు మహిళ ఎమ్మెల్యే విజయరమణారావును ఆశ్రయించి వైద్యసేవలు అందించాలని వేడుకుంది. ఆయన జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్‌కు వైద్యసేవలందేలా చూడాలని ఆదేశించారు. బుధవారం మహిళకు ఆపరేషన్ చేసి గడ్డలను తొలగించారు. జిల్లా ఆసుపత్రిలో అన్నిరకాల వైద్యసేవలు, ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆపరేషన్ చేసిన వైద్యులు అనసూయ, శౌర్య, డాక్టర్ శ్రీధర్‌ను కలెక్టర్ శ్రీహర్ష అభినందించారు.



రామగిరి: మండలంలోని పన్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటినరికాలనీలో, కల్వచర్ల గ్రామంలోని కౌండిన్య నగర్‌లో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. ఇంటి సమీపంలో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఇంటి యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు పట్టించుకుని సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

సింగరేణి న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ





గోదావరిఖని: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జీఎం వెంకటయ్య, జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం ముద్రించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను ఆర్జీ–2 జీఎం బి.వెంకటయ్య బుధవారం ఆవిష్కరించారు. జీఎం కార్యాలయంలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ జీగురు రవీందర్, ప్రాజెక్టు అధికారి ఎస్.మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నర్సింహారావు, ఎస్‌వోటూ జీఎం రాముడు, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్జీ–1లో..

గోదావరిఖని: సింగరేణి అభివృద్ధికి ప్రతిరూపంగా నూతన సంవత్సర క్యాలెండర్ నిలుస్తుందని ఆర్జీ–1జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుధవారం ఆయన అధికారులతో కలిసి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జీఎం మాట్లాడుతూ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ క్యాలెండర్ అందజేయాలన్నారు. సంస్థ సాధించిన విజయాలు, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, ఉద్యోగుల సంక్షేమం, సింగరేణిలో ఉన్న అత్యాధునిక యంత్రాల ఫొటోలతో క్యాలెండర్ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ డీజీఎం ఆంజనేయప్రసాద్, ఎస్టేట్ డీజీఎం కుమారస్వామి, సివిల్ ఎస్ఈ వరప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, క్రాంతికుమార్ పాల్గొన్నారు.



రామగిరి: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు

రామగిరి: సింగరేణి ఆంగ్ల నూతన క్యాలెండర్‌ను బుధవారం జీఎం కార్యాలయంలో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, బి.శ్రీనివాస్, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, డీజీఎంలు పి.రాజారెడ్డి, సత్యనారాయణ, డిప్యూటీ ఎస్టేట్ మేనేజర్ ఐలయ్య, ఇన్‌చార్జి పర్సనల్ విభాగాధిపతి శ్రీహరి పాల్గొన్నారు.

ప్రయోగాలతోనే సృజనాత్మకత పెరుగుతుంది



ప్రాజెక్టు నమూనా

రామగుండం: విద్యార్థి దశలో ఆలోచనలతో చేపట్టే ప్రయోగాలతో సృజనాత్మకత పెరుగుతుందని స్థానిక కార్పొరేటర్ అఫ్రీన్ ఫాతిమా సలీంబేగ్ అన్నారు. పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో 37వ సైన్స్ ఫెయిర్ ఫెస్టివల్ టెక్నోవా–2005ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన 400 ప్రదర్శనల్లో కొన్ని నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు, పెరిస్కోప్‌తో దూరంగా ఉన్న వాటిని గుర్తించే విధానం, రాకెట్ లాంచర్, జల విద్యుత్ ప్రాజెక్టు తదితర ప్రదర్శనలు ఎంతగానో ఆలోచింపజేశాయి. విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, హెచ్‌ఎం.నోయల్ జోసెఫ్, తిరుపతిగౌడ్, ప్రవీణ్‌కుమార్, ఆశాలత పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ రోజే పీఎఫ్



మాట్లాడుతున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: సీఎంపీఎఫ్ కార్యాలయంలో రీజియన్ కమిషనర్ హరిపచౌరితో కలిసి ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ బుధవారం కోఆర్డినేషన్ కమిటీ, పీఎఫ్ – పింఛన్ అదాలత్ నిర్వహించారు. ఉద్యోగ విరమణ రోజే కార్మికునికి పీఎఫ్ అందేలా చూడాలని జీఎం అన్నారు.

మోడల్ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ

జూలపల్లి: ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పనులకు హౌసింగ్ ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఎంపీడీవో కార్యాలయ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో నమూనా ఇంటి నిర్మాణానికి పనులు ప్రారంభించారు.

ఎన్టీపీసీ సీజీఎంకు సన్మానం



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం–తెలంగాణ ప్రాజెక్టు చీఫ్ జనరల్ మేనేజర్ చందన్‌కుమార్ సామంతను ఎన్టీపీసీ ప్రాజెక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు బుధవారం సన్మానించారు. ప్రాజెక్టు పరిపాలనా భవనంలోని ఆయన చాంబర్‌లో విధుల్లో చేరిన సీజీఎంను కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా, చిలుక శంకర్, నాంసాని శంకర్, భూమయ్య, భూమల్ల చందర్, శ్రీనివాస్, రాధారపు రాజమల్లయ్య పాల్గొన్నారు.